



# సాయి సూర్య

నల్గొండ, సూర్యపేట, యాదాద్రి

గురువారం 23 జనవరి 2025 | పేజీలు : 4


# మీర్ పేట్ లో కిరాతకం....



## భార్యను హత్య చేసి కుక్కర్‌లో ఉడక పెట్టిన భర్త..



మీర్ పేట్, సూర్య టుడే : మీర్ పేట్ ట్ లో దారుణం జరిగింది
 ఓ భర్త. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను దారుణంగా హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం ముక్కలుగా చేసి కుక్కర్‌లో వేసి ఉడక పెట్టాడు. ఆపై ఆ ముక్కలను చెరువులో పడేశాడు. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతురాలి తల్లిదండ్రులు మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. హత్య చేసిన అనంతరం డెడ్ బాడీ ముక్కలుగా చేసి కుక్కర్‌లో వేసి ఉడక పెట్టాడు. ఆపై ఆ ముక్కలను చెరువులో పడేశాడు. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి(మాజీ ఆర్మీ) వృత్తి రీత్యా డి ఆర్ డి ఓ లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ.. జిల్లెల్లగూడలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35)తో కలిసి నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. సాఫీగా సాగిపోతున్న వీరి సంసారంలోకి అనుమానం అనే భూతం వచ్చింది. దీంతో గురుమూర్తి భార్య వెంకట మాధవిని అనుమానించేవాడు. ఇదే విషయమై దంపతుల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చెలరేగింది. దీంతో ఆగ్రహానికి లోనైనా గురుమూర్తి భార్యను అతి కిరాతకంగా హత్య చేశాడు. అనంతరం భార్య మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కట్ చేశాడు. కమర్షియల్ సిలిండర్ తీసుకొని వచ్చి ఆ ముక్కలను ఉడకబెట్టాడు. అనంతరం ఆ మొక్కలను ఎండబెట్టి రోకలితో పొడిగా మార్చాడు. ఆ విధంగా మృతదేహం పొడిని బకెట్‌లో తీసుకువెళ్లి జిల్లెలగూడ చెరువులో కలిపివేశాడు.
ఈనెల 13వ తేదీ మాధవి మిస్సింగ్ అయినట్టు మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు సమయంలో తనకు ఏం తెలియదన్నట్టుగా అత్తమామలతో కలిసి మీర్ పేట్ పీఎస్‌కు మృతురాలి భర్త కూడా వెళ్లాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మాధవి కోసం గాలింపు చర్యలు చేస్తున్న సమయంలో.. గురుమూర్తిపై పోలీసులకు అనుమానం వచ్చింది.. దీంతో గురుమూర్తిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు మృతదేహం పొడి కోసం చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ముక్కలతో పాటు బాడీ మొత్తాన్ని పొడిగా మార్చడం వల్ల ఆనవాళ్లు దొరకలేదు. పోలీసులు గురు మూర్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

- గ్రామ సభలు పారదర్శకంగా నిర్వహించాలి...

-ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న విధంగా అర్హులను గుర్తించాలి...

-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ పల్లా నర్సింహా రెడ్డి.



వివరాలు 2లో




# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

ఎన్నిసార్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

# లయన్స్ క్లబ్ చండూర్ సేవా వారి ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రీ పంపిణీ





చండూర్ జనవరి 22 (సూర్య న్యూస్):
లయన్స్ క్లబ్ చండూర్ సేవా వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల శారీరక మానసిక దృఢత్వం కొరకు క్రీడా సామాగ్రీని పి.ఎమ్.జె.ఎఫ్. లయన్ మదన్ మోహన్ రేపాల బహూకరించారు. ఈ సందర్భంగా పి.ఎమ్.జె.ఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల చేత యువత సాధికారత అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ సంగు జానయ్య, కార్యదర్శి లయన్ లతీఫ్ పాషా, కోశాధికారి లయన్ వెంకట్ రెడ్డి, లయన్ లవ కుమార్, లయన్ నెల్లూరి శ్రీనివాస్, లయన్ పాపిరెడ్డి, లయన్ ప్రదీప్ కుమార్,

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

దేవరకొండ జనవరి 22 (సూర్య న్యూస్ టుడే ప్రతినిధి)
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ పల్లా నర్సింహ్మా రెడ్డి అన్నారు.బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో ప్రజలనుండి ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ లు,వ్యవసాయ కూలీలకు 12000/-రైతు భరోసా,
రేషన్ కార్డులు అందించడం కోసం దరఖాస్తులు తీసుకుందని వాటి ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అర్హులను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హులకు కాకుండా లబ్ధిదారుల ఎంపిక లిస్టులో అనర్హులు,ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు అన్ని గ్రామాల్లో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అధికారులకు సూచించారు.
గ్రామాల్లో కొంతమంది అనర్హులకు అర్హుల జాబితాలో పేర్లు రావడం మూలంగానే గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో ఘర్షణలు జరగడానికి కారణమవుతున్నాయని ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసిన విధంగా పార్టీలకతీతంగా పారదర్శకంగా పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లో ఇండ్లు లేనివారికి,రేషన్ కార్డు లేనివారికి, భూమి లేనివారికి పేద బడుగు బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యతగా అందించాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించి గ్రామ సభలో పారదర్శకంగా ఎంపిక చేయాలనీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనీ ప్రభుత్వం,అధికారులను నర్సింహ్మా రెడ్డి కోరారు.

# లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక కల ప్రదర్శన




చండూర్ జనవరి 22 (సూర్య న్యూస్)
హైద్రాబాద్ లో ఫిబ్రవరి 7 వ తేదీన జరిగే కార్యక్రమంలో లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక కల మహా ప్రదర్శనలో ప్రచారం లో భాగంగా చండూర్ లో ఉమ్మడి నల్గొండ కళాబృందం విచ్చేసినారు. వారికి స్థానిక ఎమ్ ఆర్ పి ఎస్ %డ% ఎమ్ ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు ఘనస్వాగతం పలికారు. హైద్రాబాద్ లో జరిగే సభలో ఇంటికో డప్పుతో మాదిగ బిడ్డలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎమ్ ఎస్ పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ, ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఆకరపు యేసు మాదిగ, ఎమ్ ఆర్ పి ఎస్ పట్టణ అధ్యక్షులు ఇరిగి చరణ్ మాదిగ, ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు కురుపాటి శంకర్, కార్యదర్శి గుండెల శ్రవణ్ మాదిగ, ఉపాధ్యక్షులు పోలె సురేష్, గిరి, ప్రచార కార్యదర్శి ఎలవర్తి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు లో ప్రశాంతంగా ముగిసిన ప్రజాపాలన వార్డుసభ







చండూర్ జనవరి 22 (సూర్య న్యూస్):
చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు సభ ప్రశాంతంగా ముగిసింది. 5వ వార్డు కౌన్సిలర్ అనంత మంగమ్మ గిరిధర్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజా పాలన లో అప్లికేషన్లు చేసిన వారి పేర్లు రావడం జరిగిందని మిగిలిన వారి పేర్లు టెక్నికల్ ప్రాబ్లం ద్వారా రాలేదు. మళ్లీ అప్లికేషన్లు ఇవ్వండి అని అన్నారు. అందరికి పథకాలు అందేవిధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చండూర్ మున్సిపాలిటీ అద్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, వార్డు ఆఫీసర్ సాయి రామ్, విజయ్, మంజుల, ఉదయరాణి, సూపర్వైజర్ యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో సామరస్యంగా ముగిసిన ప్రజాపాలన వార్డు సభ



చండూర్ జనవరి 22 (సూర్య న్యూస్): చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో బుధవారం రోజు సామరస్యంగా ముగిసిన ప్రజాపాలన వార్డుసభ. ఎమ్మార్వో దశరథ మాట్లాడుతూ... ప్రజా పాలన లో అప్లికేషన్లు చేసిన కొంత మంది పేర్లు రావడం జరిగిందని, మిగిలిన వారి పేర్లు టెక్నికల్ ప్రాబ్లం ద్వారా రాలేదని అన్నారు. ప్రజలు అపోహ పడవద్దని చెప్పారు. మళ్లీ అప్లికేషన్లు ఇవ్వండి అని అన్నారు. మళ్లీ సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ కమిషనర్ ఎమ్ డి మున్వర్ ఆలీ, కాంగ్రెస్ పార్టీ చండూర్ మున్సిపాలిటీ అద్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, చండూర్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ %డ% ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, వార్డు ఆఫీసర్ రవి, జూనియర్ అసిస్టెంట్ మణికాంత్, శోభారాణి, రాముర్తి, మల్లారెడ్డి, ఇర్గి రామన్న, ఇర్గి వెంకటేశం, గండు రమాదేవి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శెరిగూడెంలో ముగిసిన ప్రజాపాలన గ్రామసభ



చండూర్ జనవరి 22 (సూర్య న్యూస్):
గట్టుపాల్ మండలం పరిధిలోని శెరిగూడెం గ్రామంలో బుధవారం

# నేడు గ్రామసభలకు హాజరుకానున్న ఎమ్మెల్యే బాలు నాయక్



చింతపల్లి, సూర్య న్యూస్ టుడే జనవరి 22
గ్రామాల్లో సంక్షేమ పథకాలు అందించేందుకుగాను నిర్వహిస్తున్న గ్రామ సభలకు నేడు ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరవుతారు. మధ్యాహ్నం 2.00గంటలకు చింతపల్లి మండలం వింజమూరు గ్రామపంచాయతీలో నిర్వహించనున్న గ్రామ సభలో పాల్గొంటారు. అనంతరంమధ్యాహ్నం 3.00గంటలకు చింతపల్లి మండలం కుర్మేడు గ్రామపంచాయతీలో నిర్వహించనున్న గ్రామ సభలో పాల్గొంటారు.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయగలరని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ అందజేసిన

# అనంత చంద్రశేఖర్ గౌడ్

చండూర్ జనవరి 22 (సూర్య న్యూస్):
బుధవారం రోజు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను ముగ్గురు లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ చండూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అద్వర్యం లో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ %ు% ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు చేతుల మీదుగా సి. హెచ్. శ్రీనివాసులు 60,000, సి. హెచ్. వెంకన్న 42,000, ఎ. యాదయ్య 46,500, చెక్కులను లబ్దిరులకు ఉదయం 11 గంటలకు అ%శీ%దించడం



జరుగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, రాములు, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మరియు మండల విద్యాధికారి ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లలను విద్యాసంస్థలకు పంపించే ప్రత్యేక సర్వే

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 22కొండ మల్లేపల్లి మండల పరిధిలో బడి బయట ఉండే పిల్లలను గుర్తించే ప్రత్యేక డ్రైవ్ లో బాగంగా సర్వేను జనవరి 10 నుంచి 25 వరకు నిర్వహించబడుతుంది, ఇందులో బాగంగా ప్రత్యేకంగా బడి ఈడూ, బడికి దూరంగ ఉంటున్న పిల్లలను గుర్తించి, దగ్గరలో ఉండే బడిలో చేర్పించాలని జిల్లా అధికారుల మరియు మండల విద్యాధికారి గార్ల ఆదేశాలతో ఇటుక బట్టీల దగ్గర ఉండే



పిల్లలను గుర్తించి దగ్గరలో ఉండే పాఠశాలలో చేర్పించాలని సర్వే నిర్వహిస్తున్నారు,,సర్వే చేస్తున్న వారు జమీర్ హుస్సేన్ మరియు శివ శంకర్ ఇట్టి సర్వేలో పాల్గొంటున్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ

చండూర్ జనవరి 22 (సూర్య న్యూస్):
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా




ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని, వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించాయని, విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ సభ జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణయ్య, సైదులు, లింగస్వామి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

## - ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద.



మర్రిగూడ, సూర్య టుడే :
బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఎక్కడైనా బాల్యవివాహాలు చేసేందుకు ఒత్తిడి తీసుకొస్తే తమకు సమాచారం అందించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద అన్నారు.

బుధవారం మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి ప్రభుత్వ పాఠశాలలో బేటి బచావో బేటి పడావో,బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలియజేశారు. 18 ఏండ్లు దాటని బాలికలు పెళ్లిళ్లు చేసుకుంటే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలతో పాటు పుట్టబోయే పిల్లలు అనారోగ్యంతో పుట్టి, వివిధ లోపాలతో ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందన్నారు.
బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంజీవరావు,ఏఎన్ఎం సరిత,అంగన్వాడి టీచర్ మరియమ్మ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర



సిద్దిపేట,జనవరి22 దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్ లో నిర్వహించిన గ్రామ సభలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నం పెడుతామన్నారని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని హరీష్ రావు నిలదీశారు.రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాన్ని చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఎగవేతల సిఎం రేవంత్ రెడ్డి, కోతల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతలు అని చురకలంటించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే యాసంగి వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారని, ఏడాది పూర్తయిందని ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి, ఎస్టిలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడం సరికాదన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో అక్రమాలు

## యాదాద్రిగిరి ప్రదక్షిణలో పాల్గొన్న కవిత



యాదాద్రి,జనవరి22 కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నీటిని కాకుండా మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న పేదల ఇళ్లను ప్రక్షాళన చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసీ ని గోదావరితో అనుసంధానం చేయడానికి 1700 కోట్లతో కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. మళ్లీ రూ.7500 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మూసీని ఏటీఎంగా మార్చుకొని వచ్చిన డబ్బులను ఢిల్లీ పంపిస్తున్నారని ఆరోపించారు. రౌడీ మూకలతో దాడులు చేసే సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదన్నారు. 'కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మా జోలికి వస్తే ఖబడ్దార్' అంటూ హెచ్చరించారు. అప్లికేషను ఇవ్వగానే అన్ని ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు విడుదల చేయకుండా రైతుల పంటలను ఎండ బెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ మేధావుల్లారా కృష్ణ జలాలతో అన్యాయం జరుగుతుందని..ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒక్కటే అని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట అని కవిత అన్నారు. కేసీఆర్ రూ.1200 కోట్లను పెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా యాదాద్రి అభివృద్ధి జరగాలన్నారు. లక్ష్మీనరసింహ స్వామి పుష్కరిణిని విరజానది పుష్కరిణిగా భావిస్తారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ గిరి ప్రదక్షిణలో పాల్గొనాలని కోరారు. మెట్ల ద్వారా స్వామివారి దర్శనం చేసుకుంటే గిరి ప్రదక్షిణం పూర్తవుతుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సంవత్సర కాలంలో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయడానికి లక్ష్మీనరసింహస్వామి వారి దీవెనలు ఇవ్వాలని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్





కొండమల్లేపల్లి ( కేశ్య తండా ):సాయి సూర్య న్యూస్‌బీ జనవరి 22
గ్రామ సభలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలో ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల అమలులో భాగంగా కేశ్య తండా గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి సహకారంతో కొండా మల్లేపల్లి మండలం అభివృద్ధి పథంలో నడిస్తుందని గ్రామ సభలో గ్రామస్తులు పాల్గొని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

ఎందుకంటె గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలనుండి నుండి మాకు రేషన్ కార్డులు ఇవ్వలేదు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదు,రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదు,భూమి లేని రైతు కూలీలను గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు గుర్తుకు రాలేదని వాపోయారు. కానీ బిఆర్ఎస్ నాయకులకు ,ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ఊరుకోమని కోల్ముంతల్ పహాడ్ మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్ మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీ కే సరిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో చేసిన మొత్తం 2,00,000 లక్షలు మాఫీ అయిందన్నారు. 95 % మాఫీ అయిందని మా వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. గ్రామ సభలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలో ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వారు జాబితాలో పేర్లు లేకుంటే దరఖాస్తూ ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ నాయకులకే పథకాలు అందుతున్నాయానే ఆరోపణ చేసే ముందు వారి పేర్లను ముందుగా బయటపెట్టాలన్నారు. లేని పక్షంలో క్షమాపణ కోరాలన్నారు.